జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :343 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 02 సెప్టెంబర్ 2025






# పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

- సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు
- రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు
- అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు

అన్నమయ్య: రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళు_న్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసా యం తగ్గింది.




## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత

చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి: ఏపీసీసీ చీఫ్ షర్మిల



విజయవాడ: గత వైకాపా, నేటి కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్టును 'అనాథ ప్రాజెక్టు'గా మార్చాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదన్నారు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని మండిపడ్డారు. ఐదు గ్రామాలు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.'గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో మూడేళ్లు గడిపారే తప్ప తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు.




## భారత్, రష్యాలది బలమైన స్నేహం

పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ




## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

## తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు.. ఏ తేదీన ఏయే వాహన సేవలంటే..?

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 16వ తేదీన శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. (%ూాఅనప్త్రతీఖ్రాతీఖునవంప్త్ర చీవషం)

%వాహన సేవల వివరాలు:

సెప్టెంబర్ 24న సాయంత్రం 05.43 నుంచి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహన సేవ.

25న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన సేవ.

26న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం ఒంటి గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహన సేవ.

27న ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహన సేవ, మధ్యాహ్నం ఒంటి గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహన సేవ.



28న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6.30 నుంచి రాత్రి వరకు గరుడ వాహన సేవ.

29న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహన సేవ.

30న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహన సేవ.

అక్టోబర్ 1న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ.

2న ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకు ధ్వజారోహణం.

## అలయ్ బలయ్‌కు ముర్మును ఆహ్వానించి దత్తన్న



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్మును హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. విజయదశమి సందర్భంగా అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమం గురించి రాష్ట్రపతికి వివరించారు. ప్రేమ, ఆప్యాయత, సోదరభావం చాటే అలయ్ బలయ్ కార్యక్రమం చాలా మంచిదని, అనేక సంవత్సరాలుగా ప్రతి ఏటా కొనసాగడం సంతోషకరమైన విషయమని రాష్ట్రపతి ప్రశంసించారు.




## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు

మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ

కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



హైదరాబాద్: కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీ-పీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని రుజువైందని ఆయన పేర్కొన్నారు.మొదటి దఫా ప్రభుత్వంలో హరీష్ రావు తప్పు చేస్తే కెసిఆర్ ఎందుకు చర్య తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

హైదరాబాద్:తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.

కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్‌డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.





కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు

**8న ఎన్‌డిఏ ఎంపిలకు ప్రధాని విందు**



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు- హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు, ఎంపీలపై ఉంచినట్టు- పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు- వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్‌ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అభ్యర్థి గెలుపునకు అవసరమైన మెజారిటీ- మార్క్ 391 ఓట్లు- కాగా, ఎన్డీయేకు 425 ఓట్ల బలం ఉంది. 11 మంది ఎంపీలున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా, ఆయనపై పోటీ-కి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష .

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

హైదరాబాద్: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు



ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర



ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

అమరావతి: పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు.

హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా



దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**

పాట్నా:ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి



నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు.

## వనపర్తి పట్టణంలో 16 వార్డు పాతకోట యందు కాల్వలను శుభ్రపరచండి మురుగు కాలువలపై డబ్బాలను తొలగించండి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బి సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతయ్య యాదవ్ ,వనపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ కు వినతి.వనపర్తి పట్టణం మున్సిపల్ కమిషనర్ కు బి సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతయ్య యాదవ్ వినతి. వనపర్తి పట్టణంలో 16 కాలనీలో మురుగు కాలువల శు భ్రప్రచకపోవడం వలన ములుగు కాలువల పైన డబ్బాలు వేసే వ్యాపారాలు చేయడం వల్ల మురుగునీరు నిల్వ ఉండడం వల్ల కాలనీ వాసులకు అనారోగ్యాల గురవుతున్నారు .ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వనపర్తి పట్నం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు రామన్ గౌడ్ రమేష్ శ్రీనివాసులు రాములు మురళి తదితరులు మున్సిపల్ కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: సీపీ గౌస్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వినాయక మండపాల వద్ద షీ టీం ప్రత్యేక నిఘా మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం. మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం తెలిపారు. మహిళలపై జరిగే నేరాలకు జీరో టాలరెన్స్, విధానాన్ని అమలు చేస్తామని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యంగా వినాయక ఉత్సవాల సందర్భంగా కోలాటం, ఊరేగింపుల వద్ద షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఉంచుతాయని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అభ్యంతరకర ఫోటోలు లేదా వీడియోలు తీసినా వెంటనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ మరియు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలేజీలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు లేదా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

అవగాహన, ఫిర్యాదులు, చర్యలు

షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 24 గంటల పహారా కొనసాగుతుందని, తక్షణమే ఫిర్యాదులకు స్పందిస్తామని సీపీ అన్నారు. గత నెలలో 24 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సోషల్ మీడియాలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసేటప్పుడు మహిళలు తమ వ్యక్తిగత భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచుతాం.

ఎవరైనా వేధింపులకు గురైనప్పుడు నేరుగా సంప్రదించలేనివారు 8712670759 నెంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని సీపీ స్పష్టం చేశారు.నివేదిక ముఖ్యాంశాలు ఆగస్టు నెల, ఆగస్టు నెలలో అందిన ఫిర్యాదుల ఆధారంగా 4 క్రిమినల్ కేసులు నమోదు.10 మంది వ్యక్తులకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్. 70 హాట్‌స్పాట్‌లలో నిఘా. 30 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కౌన్సెలింగ్.ఒంటరిగా ప్రయాణించే మహిళలు %. ాాాఖీజు ాాా%ను ఉపయోగించుకోవాలని, ఇది వారి ప్రయాణంలో భరోసా ఇస్తుందని సీపీ తెలిపారు.మహిళలను ఇబ్బందులకు గురి చేసిన వారికి కఠిన శిక్ష తప్పదని సీపీ గౌస్ ఆలం పునరుద్ఘాటించారు.

## నేడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కడప జిల్లా పర్యటన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం సెప్టెంబర్ 2 వతేదీన జిల్లాలో పర్యటించనున్నారు.సికె దిన్నె జమాలపల్లి గ్రామం నందు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సి కె దీన్ని మండలంలో బుగ్గేటి పల్లి గ్రామంలో పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు.


**షెడ్యూల్:**

సెప్టెంబర్ 1 వ తేదీన సోమవారం సాయంత్రం 6:30 గంటలకు విమానంలో బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి సాయంత్రం 7:30 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప ఎయిర్పోర్ట్ నుండి 7:45 కు గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8-15 కు సి కె దీన్నే మండలం బుగ్గలేటి పల్లి విలేజ్ కి చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. సెప్టెంబర్ 2 వతేదీన మంగళవారం ఉదయం 9:50 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ నుండి బయలుదేరి 10 గంటలకు సీకే దిన్నె మండలంలోని జమాలపల్లి విలేజ్ చేరుకుంటారు. అక్కడ 10 నుండి 10:45 గంటల వరకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.10:45 కు జమాలపల్లి గ్రామం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 11:15 కు పెండ్లిమర్రి విలేజ్ చేరుకొని 11:15 నుండి 12 గంటల వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు పెండ్లిమర్రి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 12:25 కు కొప్పర్తి కి చేరుకుంటారు. మధ్యాహ్నం 12:25 నుండి 1:10 గంటల వరకు కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం 1:10 గంటలకు కొప్పర్తి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 1:30 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ చేరుకొని 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు బుగ్గలేటి పల్లి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 6 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని 6:10 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్ళనున్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

**కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..1) చక్రాయిపేట మండలానికి చెందిన చెందిన వెంకటసుబ్బయ్య ఊరు నందు సొంత భూమి ఉందని ఆ భూమిని ఆక్రమించారని తగు విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు.2) కమలాపురం మండలం వికలాంగుల కాలనీకి చెందిన బి పుల్లయ్య కొందరు వ్యక్తులు భూమి ఆక్రమించారని, తగు విచారణ జరిపించి మాకు భూమిని ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అరవై రోజుల విస్తృత ప్రచారం కల్పించాలని గోడప్రతులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైన సాధన విద్యానికేత విద్యార్థులు



**విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

నంద్యాల జిల్లా డోన్ పట్టణము నందు జరిగిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో సాధనా విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు.అండర్ 12 విభాగంలో మదనంతపురం గ్రామానికి చెందిన ఐశ్వర్య,అదేవిధంగా అండర్ 14 విభాగంలో మదనంతపురం గ్రామానికి చెందిన అరవింద్ లు జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైనట్లు సాధన విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా సోమవారం రోజున మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ భాస్కర్ యాదవ్ లు విద్యార్థులను అభినందించారు.అక్టోబర్ నెలలో ముంబైలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పోటీలలో పాల్గొంటారని కరస్పాండెంట్ భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాధన స్కూల్ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, 01-09-2025 నుండి 30-09-2025 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహారాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్టానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన టిడిపి నాయకులు

అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు భర్త చనిపోయిన మరుసటి నెలకే భార్యకు వితంతు పింఛన్ ను ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు లు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తుందని వారు తెలియజేశారు.నకిలీ పించనుదారులను తొలగించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు తెలియజేశారు.మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు టిడిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజేశ్వరి,టిడిపి నాయకులు నీలా మనోహర్,విద్యా కమిటీ చైర్మన్ టైలర్ కంబగిరి,సుంకప్ప, కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే: కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల పట్టణంలోని 1వ వార్డ్ బైటి పేట నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో భాగంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా వెసులుబాటు కలిగిందని టి.డి.పి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవన స్థాయిని మెరుగుపరుస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కోట్ల కుటుంబం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది కోట్ల కుటుంబమని, అధికారుల కార్యాలయం కంటే ముందుగా కోట్ల కుటుంబం తలుపు తడతారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల కోసమే తమ కుటుంబం పనిచేస్తుందని నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహిళ శక్తితో ప్రజలకు చాలావరకు ఆర్థిక భారం తగ్గిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటవెంటనే నెరవేరుస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే టి.డి.పి పార్టీ అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రెహమాన్, విద్యాధికారి సోమశేఖర్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, మండల టి.డి.పి నాయకులు, బిజెపి, జనసేన పాల్గొన్నారు.




1.రాజంపేట సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి 2.చంద్రబాబునాయుడు పింఛన్లను పంపిణీ చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులు రాంప్రసాద్ రెడ్డి జనార్దన్ రెడ్డి రాజపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

## పండ్ల మొక్కలు పంపిణీ

హార్టికల్చర్ ద్వారా రైతులకు మొక్కలను పంపిణీ చేసిన ఎంపీడీవో,ఏపీవో.


**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉపాధి హామీ పథకం నందు హార్టికల్చర్ ద్వారా పండ్ల మొక్కల సాగు కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,ఏపీవో హేమ సుందర్ లు పంపిణీ చేశారు.మంగళవారం రోజున స్థానిక ఉపాధి హామీ కార్యాలయం నందు తూర్పుగోదావరి జిల్లా కడియం నుండి వచ్చిన మొక్కలను వారు రైతులకు పంపిణీ చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తుగ్గలి మండల వ్యాప్తంగా 750 ఎకరాలను హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటల సాగుకు రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఎపిఓ హేమ సుందర్ తెలియజేశారు.ఇందులో 537 ఎకరాలు మామిడి చెట్లు,దానిమ్మ 37 ఎకరాలు,స్వీట్ ఆరెంజ్ 90 ఎకరాలు,డ్రాగన్ ఫ్రూట్ 2 ఎకరాలు,జామ 5 ఎకరాలు, నేరేడు 5.78 ఎకరాలు,రోజ్ గార్డెన్ 2 ఎకరాలు, సపోటా 3 ఎకరాలు,మునగ 3 ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నట్లు వారు తెలియజేశారు.పండ్ల మరియు పూల తోట సాగు ద్వారా రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని వారు తెలియజేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈసీ రాజశేఖర్,టెక్నికల్ అసిస్టెంట్ లు రామకృష్ణ,చంద్రశేఖర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 269 దరఖాస్తులు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 269 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ప్రజావాణిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా అధికారులతో సమావేశం

ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్డిఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముఖ గుర్తింపు హాజరును ఉపాధ్యాయుల సాధారణ సెలవులతో సోమవారం నుండి లింక్ చేయాలని అన్నారు.

మండల ప్రత్యేక అధికారులు అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి వసతులు, సౌకర్యాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, స్థలాల వివరాలను సమర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంలో అర్హులంతా లబ్ధి పొందేలా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు పంటలకు మద్దతు ధరల చట్టం అమలు చేయాలి..

**కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం - 2022 ను ఉపసంహరించాలి....**

**దేవనకొండలో ఘనంగా రైతాంగ కోర్కెల దినోత్సవం (డిమాండ్స్ డే)...**

**రైతు సంఘం పథకావిష్కరణ గావించిన రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప..**




**ఉదయం న్యూస్ :దేవనకొండ సెప్టెంబర్ 01**

డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం సెప్టెంబర్ -1 రైతాంగ కోరికల దినోత్సవం (డిమాండ్స్ డే) ను పురస్కరించుకొని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం ముందు రైతు సంఘం పథకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఏఐకేఎస్ పతాకాన్ని ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు రుణ విమోచన చట్టం తేవాలన్నారు. రైతుల రుణాలన్నింటిని ఒక పర్యాయంగా మాఫీ చేయాలన్నారు. రైతాంగ ఉద్యమంలో అమరులైన 750 మంది రైతు కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. అమరులైన రైతుల పేరిట ఢిల్లీ సరిహద్దుల్లో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు, రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు. కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలన్నారు. 2003 భూ సేకరణ చట్టం లో రైతు వ్యతిరేకంశాలు రద్దు చేయాలన్నారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని సర్వే నెంబర్ యూనిట్ గా అన్ని పంటలకు వర్తింప చేయాలన్నారు. భీమా రుసుము ప్రభుత్వాలే భరించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు, గ్రామీణ పేదలకు నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుమందులు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చర్యలు రూపొందించాలన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో సహా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలతో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రూపొందించిన నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో 13 మాసాలకు పైగా రైతాంగం నిర్వహించిన చారిత్రాత్మక పోరాటం విరమణ సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. హామీల అమలుకై దేశవ్యాప్తంగా రైతు, కార్మిక, ఇతర ప్రజాసంఘాల ఉద్యమిస్తున్న తరుణంలో రాష్ట్రంలోని రైతాంగ సమస్యలను జోడించి పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు (సెప్టెంబర్ 1న డిమాండ్స్ డే) సందర్భంగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహా య కార్యదర్శి సి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ మం డల కార్యదర్శి భాస్కర్,ఏఐవైఎఫ్ మం డల అధ్యక్షుడు రవి, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు, వీరస్వామి, రామంజి, రషీద్,అనుమప్ప, శంకర్, కోదండ,మధు ,రాజేష్, రమేష్,హనుమంతు, మహమ్మద్, మద్దిలేటి,ఉసేని పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా తెలుగువారికి అవకాశం వచ్చింది: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉప రాష్ట్రపతి బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి. ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## రైతులు ఉల్లి పంట కోతకు ముందే పంట నమోదు చేసుకోవాలి... ఏవో రవి కుమార్


**మద్దికేర:ఉదయం న్యూస్:**



ఉల్లి పంటను సాగు చేసిన రైతులు ఉల్లి పంట కోతకు ముందే పంట నమోదును చేసుకోవాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లేటప్పుడు కచ్చితంగా పంట నమోదు అయ్యి ఉండాలని, మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లే ముందు ఉల్లిను బాగా ఆరబెట్టి కుళ్ళు లేకుండా తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు.డెల్టు మెత్రిన్ మందును పిచికారి చేసుకోవడం ద్వారా సజ్జ పంటలో పురుగును అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా హంపా,బురుజుల,మద్దికేర రైతు సేవ కేంద్రాలలో డిఏపి అందుబాటులో ఉందని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి రైతులకు తెలియజేశారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ప్రజల సామూహిక ఆస్తుల మీద, సామూహిక భద్రత మీద భరోసా కల్పించడమే.ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సురవరం గారు. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డిలి మాజీ మంత్రి. సి.పి. ఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఈరోజు వారి స్వగ్రామము కంచుపాడు గ్రామములో జరిగింది.ఇట్టి సమావేశములో ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితకాలం ప్రజా సమస్యలపై పోరాటం చేసి ఎన్నో ప్రజా విజయాలు సాధించారని జాతీయ స్థాయిలో ఎదిగి మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల ద్వారా రాజ్యస్థాపన జరగాలని ఆయన కలలు కన్నారని ఈ దేశములో కమ్యూనిస్టు పార్టీల మనుగడ ఉన్నంతవరకు సురవరం సుధాకర్ రెడ్డి చిరస్మరణీయుడుగా ఉంటారని ఆయన అన్నారు.

## హరీష్, సంతోష్ వల్లే కేసీఆర్ పై మరకలు: కవిత

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి బీఆర్ఎస్ పార్టీలో అణుబాంబు వేశారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించిన అంశంలో కడుపు రగిలి పోతోందని మీడియా ముందుకు వచ్చిన ఆమె, కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అని నేరుగా ఆరోపణలు చేశారు. వారిద్దరూ తీవ్రమైన అవినీతికి పాల్పడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని..కానీ హరీష్ , సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల మంత్రిగా తొలగించారని కూడా కవిత గుర్తు చేసుకున్నారు. తన తండ్రి పై సీబీఐ కేసు నమోదు చేస్తే..కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అని కవిత కంటతడి పెట్టుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. తాను ఇలా మాట్లాడుతూంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపై కుట్ర చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు.కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం అయ్యారు. హరీష్ రావు, సంతోష్ రావు వ్యక్తిగత స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇద్దరు అధికారులు వందల కోట్లతో పట్టుబడ్డారని వారి వెనుక ఎవరున్నారో తేల్చాలన్నారు. అవినీతి ఆనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టే అంత పరిస్థితి వచ్చాక..పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత, అని ప్రశ్నించారు. ఈ కేసులో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కవిత వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో పెను సంచలనానికి కారణం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## గణనాధునికి సతీ సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయక మండపంలో ఆదివారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి కావద్దని, ఏదైనా సమస్య ఉన్న ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100,స్థానిక పోలీసులు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు, శ్రీమతి బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు, ఎస్పీ గారి సీసీ, మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవి కుమార్ రెడ్డి, వెంకట్ స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి, భారతి, సూర్య కళ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## వెళ్లిరా.. వినాయకా

భేరివారి మండపం వద్ద నిమజ్జనోత్సవం లో కోలా ఆనంద్

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి సెప్టెంబర్ 1**



వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని నిమజ్జనోత్సవాన్ని వచ్చే వినాయక విగ్రహాలకు భక్తులు అడుగడుగునా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. దీంతో ఆదివారం రాత్రి పట్టణ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన చాలా గణనాధుల నిమజ్జనోత్సవం పూర్తయినట్లు అయింది. ప్రధాన కూడళ్లల్లోని విగ్రహాలకు మాత్రమే 9 రోజు నిమజ్జనోత్సవ వేడుకలు జరపనున్నారు. పట్టణంలోని భేరివారి మండపం వద్ద రాత్రి భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ నిమజ్జనోత్సవానికి వచ్చే వినాయక స్వాములకు ప్రత్యేక పూజలు జరిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పిడుగురాళ్ల టిడిపి ఆఫీస్ లో పెన్షన్ల పంపిణీ

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 01:**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పత్తికొండ డివిజన్ అధ్యక్షులుగా గోపాల్

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కే.గోపాల్ పత్తికొండ డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం రోజున కర్నూల్ నందు మండల పరిషత్తు సమావేశ భవనంలో జరిగిన గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలలో కె.గోపాల్ ను పత్తికొండ డివిజన్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గోపాల్ ను రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటరమణ శాలువాను కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ పత్తికొండ డివిజన్ పరిధిలోని గల పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గోపాల్ తెలియజేశారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి ప్రమాణ స్వీకారం


**ఉదయం న్యూస్:-**



నంద్యాల జిల్లా,నందికొట్కూరు మండలం,బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవానికి వందలాదిగా తెలుగుదేశం కార్యకర్తలు తరలి వచ్చారు. శివాలయం నందు పూజలు నిర్వహించి, ఓపెన్ టాప్ వాహనంపై నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, స్థానిక శాసనసభ్యుడు గిత్త జయ సూర్య, బిజ్జుల ఉదయ్ కిరణ్ రెడ్డి, తదితరులు ఊరేగింపులో పాల్గొని ఈ ఊరేగింపు రాయల్ ఫంక్షన్ హాల్ చేరుకున్నారు. అనంతరం వేదికపై నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, శాసనసభ్యుడు గిత్త జయసూర్య,నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, ఆశీస్సులు అయినారు. ఆది నాయకుల సమక్షంలో మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ఆయా మండల సింగిల్ విండో చైర్మన్లు, మండల టిడిపి నాయకులు, బ్రాహ్మణ కొట్కూరు టిడిపి నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ హరి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, వారి ఆశీస్సులతో ఈ పదవి వరించింది. చైర్మన్ పదవికి న్యాయం చేకూరుస్తానని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని చైర్మన్ అన్నారు. భారీగా తరలి వచ్చిన కార్యకర్తలందరికీ విందు ఏర్పాటు చేశారు.

# పేదలకు ఇచ్చే పెన్షన్ దానం కాదు....ప్రభుత్వ బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన

**రాయచోటి, సెప్టెంబర్ 01: (ఉదయం ప్రతినిధి)**



పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు నెల నెల ప్రభుత్వం అందించే పెన్షన్ దానము కాదని అది బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గంలో బోయన పల్లెలో పేదల సేవలో ప్రభుత్వం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వితంతువులకు తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్.రూ. 30తో 1983లో ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారు.ఇప్పుడు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6 వేలు, 10 వేలు, 15 వేలు ఇస్తున్నాం.దివ్యాంగులకు 12 రెట్లు పెన్షన్ పెంచిందిటీడీపీనే.దివ్యాంగులు కాని వారికి. వైసీపీ కార్యకర్తలకు గత ప్రభుత్వం పెన్షన్లు ఇచ్చింది.అర్హులకు పెన్షన్ ఇవ్వాలి. ప్రభుత్వ సంపద పేదలకే పంచి పెట్టాలి.చెడును చెడుగా మంచిని మంచిగా చెప్పడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి.30 ఏళ్లల్లో ఒక్కనాడైనా విరామం తీసుకున్నానా. ఒక్క రోజైనా అలసిపోయినట్టు కన్పించానా.పేదల కోసం నిత్యం పని చేయాలి. సంక్షేమం అందించాలి అందరి భవిష్యత్ బాగుండాలనే నిరంతరం ఆలోచిస్తున్నా.లిఅన్నమయ్య జిల్లా : రాజంపేటలోని బోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు .రాజకీయ జీవితంలో నేను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు - పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే నా ఆశయం . ఎవరైనా పింఛను తీసుకోకున్నా వచ్చే నెల అందిస్తున్నాం - పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అభివృద్ధి జరగాలి ఆదాయం పెరగాలి .ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి.రాయలసీమ ఇకనుంచి రాళ్ల సీమ కాదు రతనాల సీమసంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు.అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు . ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం . ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు . ఉన్నతవిద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు .రాష్ట్ర విభజన మనకు తర్వాత అనేక కష్టాలు వచ్చాయి .2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం . కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు - దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెసున్నారు దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలి - గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు .మా పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోంది - వైసీపీ హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు.నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం .అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి - గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు .మేం వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నాం - ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాంమామిడికాయలు రోడ్డుపై పోసి వైసీపీ నేతలు డ్రామాలు ఆడారు - సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి - మహిళల ఆత్మగౌరవం దెబ్బతిస్తే కఠిన చర్యలు తప్పవు - కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం - రాజంపేటలో వ్యవసాయం తగ్గింది.. ఉద్యానపంటలు పెరిగాయి - రాజంపేటలో డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది - గంగానది నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి - వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదులు అనుసంధానం చేస్తాం - మీరు ఆశీర్వదిస్తే చాలు.. కొండలనైనా పిండి చేస్తాం - ఒంటిమిట్టను టీటీడీ దత్తత తీసుకుంది.. అనేక కార్యక్రమాలు చేపట్టింది - మా దృష్టిలో రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరు - సంజీవని పేరుతో ప్రాజెక్టు తెస్తున్నాం - ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని సంజీవని ప్రాజెక్టు తీసుకొస్తున్నాం - వైసీపీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం.. అని వైసీపీ నేతలు ఎగిరిపడ్డారు - అసెంబ్లీకి వచ్చేందుకు, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? - మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం - వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం - అసెంబ్లీకి రండి.. ఏ విషయమైనా తేల్చుకుందాం సమైక్య రాష్ట్రంలో నేనే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నాను.30 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను.అయినా పేదల సంక్షేమం కోసం పని చేస్తున్నాం.పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటాను.రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం.సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.ఈ 30 ఏళ్ల కాలంలో సంపద సృష్టించి.. సంక్షేమం చేయడమే నాకు కలిగిన తృప్తి.అప్పులు చేసి బాగుపడ్డ వారు లేరు.అప్పు చేసి పప్పు కూడు తింటే.చిప్పే మిగులుతుంది.ఆదాయాన్ని పెంచి.పేదలకు సంక్షేమం అందించాలి.అదే నేను చేస్తున్నాను.ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు.కానీ చాలా కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేలా చేసింది ఐటీనే.ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించడానికి కారణం ఐటీనే.హైదరాబాద్ విశ్వనగరంగా మారింది.. బాగా అభివృద్ధి జరిగింది.డ్వాక్రా సంఘాలు ప్రారంభించాం.. మహిళలను అభివృద్ధి చేశాం.టీడీపీ ప్రభుత్వాలు చేసినవి గుర్తు పెట్టుకోండి.. అభివృద్ధి వైంకుఠపాళి కాకూడదు.2019-24లో ప్రభుత్వం మారింది.. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసి పోటీ చేశాం.2024 ఎన్నికల్లో కూటమి గెలిచింది... ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది.. భయం లేకుండా మాట్లాడగలుగుతున్నారు.ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు. ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ.వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్.అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారుసిద్ధం సిద్ధం అని నినాదాలు చేసిన వారికి సవాల్ విసురుతున్నాను.వైసీపీని సూటిగా అడుగుతున్నాను... అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా..
అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో..ఎవరిది అభివృద్ధో... సంక్షేమం ఎవరు అందించగలరో చర్చకు నేను సిద్ధం.వైసీపీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం.. చర్చించడానికి వైసీపీ సిద్ధమా.బాబాయ్ హత్యపై చర్చకు సిద్ధం.పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం.దళిత డ్రైవరును డోర్ డెలివరీ చేసిన ఘటనపై చర్చకు సిద్ధం.కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై సిద్ధం.క్లైమోర్ మైన్లతో పేల్చినా.. నేను చలించలేదు... నేను మీలా డ్రామాలు ఆడడం లేదు.అవయవాలన్నీ సక్రమంగా ఉన్న వారికి కూడా గత ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ ఇచ్చింది.అలాంటి వారికి వారికి పెన్షన్లు ఇవ్వడం సరైందేనా.ప్రజలు ఆలోచించాలి.అనర్హులకు పెన్షన్ తీసేయండని చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి.పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుపడతారు... పోలవరం, అమరావతిని ఆపేస్తున్నారు. రోడ్లకు గుంతలు పెట్టారు.అన్నమయ్య డ్యాంను కూల్చారు. మేం ఆ డ్యాంను పునర్ నిర్మిస్తాం.వాళ్ల కారుతోనే సింగయ్యను తొక్కించి చంపేశారు.. తిరిగి మనపైనే నెపాన్ని నెడుతున్నారు.మామిడి రైతుల విషయంలోనూ డ్రామాలు ఆడారు.రైతులకు న్యాయం చేసింది.. చేసేది టీడీపీనే.ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు.ఆడబిడ్డలను ఏడిపించిన వారిని చట్టం ముందు నిలబెడతా.. ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తా.సీమకు నీళ్లిచ్చే దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్.రాయలసీమకు నీళ్లు తెస్తాం.. నిన్ననే కుప్పానికి నీళు తీసుకెళ్లాను... భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు నీళ్లు తెస్తాం.రాయలసీమకు కరవు లేకుండా చేస్తాం.కరవు జిల్లా అనంతపురానికి కియా తెచ్చాం.. ఇవాళ ఆ జిల్లా రూపు రేఖలు మారిపోయాయి.రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నాం.
సూపర్ సిక్స్.సూపర్ హిట్ అయింది.సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీ లేదు.అందరికీ అన్ని పథకాలు అందుతున్నాయని ప్రజలే చెబుతున్నారు.నా బలం.. బలగం ప్రజలు.
స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి చూపుతాం.లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తాం.లిహెలిపాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి అనంతరం పెద్ద కారంపల్లి గ్రామంలో వికలాంగత్వ పెన్షన్ దారురాలు సుమిత్రమ్మ ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఎన్టీఆర్ భోరోసా పెన్షన్ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామంలోని రజక లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించారు.రజక లబ్ధిదారులైన టీ. ఆదిలక్ష్మి, బి. లక్ష్మీదేవి, పెనగలూరు లక్ష్మీదేవి, నారాయణ నెల్లూరు లక్ష్మీదేవి, పి. లక్ష్మీదేవి, టి. హరిప్రసాద్, నారాయణ నెల్లూరు జయరాం, పి. నాగ నరసింహులు, పి. పెంచలయ్య, ఎన్. సంతయ్య తదితరులను ముఖ్యమంత్రి స్వయంగా పలకరించారు. వారి ఇబ్బందులు, అవసరాలు గురించి అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రిప్రజల సమస్యలు వినడం, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముఖ్యమంత్రితో కలిసిమెలిసి మాట్లాడిన తీరుపై పలువురు సంతోషం వ్యక్తం చేశారులిరాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికినరాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర రవాణా మరియు క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,రైల్వే కోడూర్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. , జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి , జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అడిషనల్ ఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కోడూరు టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి,టిడిపి తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ జై చంద్ర రెడ్డి, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీశైలం కొత్తపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు వైద్యపరీక్షలు



**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శ్రీశైలం కొత్తపేట ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు హెడ్మాస్టర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్, ఎత్తు, బరువు మొదలైన పరీక్షలు నిర్వహించి రక్తం తక్కువ వున్నవారికి ఐరన్ మాత్రలు మాదలైనవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణవేణి గారు మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్య పరీక్ష చేసి వారికి మందులు పంపిణీ చేయడం సంతోషమన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పుష్పాల ఏసు రాజు, సి హెచ్ ఓ పూజ, ఆశా కార్యకర్త ఎస్తేరు రాణి, వసంత, ప్రశాంతి, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్**

: బేతంచర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతి పూలే పాఠశాలను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సోమవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించి, ప్రిన్సిపల్ కు పలు సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా గోరుమానుకొండ పంచాయతీ కార్యదర్శి అయినా డి. మహబూబ్ బాషా వెలువడిన డీఎస్సీ లో జిల్లా ఐదవ స్థానం సాధించడంతో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, విద్యాధికారి సోమశేఖర్, టి.డి.పి నాయకులు రవీంద్ర నాయక్, గ్రామ టి.డి.పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పాలన తెచ్చిన మొదటి సీఎం చంద్రబాబు

గురజాల ఎమ్మెల్యే యరపతినేని వెల్లడి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 01 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి సెప్టెంబర్ ఒకటి 1995న ఇదే రోజున సిఎంగా బాధ్యతలు చేపట్ట%శీ% జరిగింది అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలతో రాష్ట్ర ప్రజలు, మహిళలు, ఎన్నో సంక్షేమ పథకాలను అందుకుంటున్నారు అని అన్నారు. దేశంలోనే సంచలనమైన ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన వారిలో మొదటి సీఎంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉంటారు అని అన్నారు. ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమంతో ఎన్నో పల్లెలు, పట్టణాల్లో వేలకోట్లతో అభివృద్ధి జరిగింది అని అన్నారు. ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పాటు, బాలికా విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు అని అన్నారు. మహిళలకు దీపం పథకం ఏర్పాటు చేశారు అని అన్నారు. కులవృత్తులకు గౌరవం కల్పించారు అని అన్నారు. బిసిలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం కమిషన్ సూచనల అమలు చేస్తున్నారు అని తెలిపారు.
బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు అందిస్తూ, తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటుచేయటం జరిగింది అని అన్నారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన, ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ, గ్రామ గ్రామాన రోడ్ల నిర్మాణం, ఐటీ కి ప్రాధాన్యత కల్పించడం జరిగింది అని అన్నారు. హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు, విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు, విద్యా రంగంలో మార్పులు,1.80 లక్షల టీచర్ల నియామకం, నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలకటం జరిగింది అన్నారు. స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు అని అన్నారు. దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం చేశారు అని అన్నారు. డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం వహించారు అని తెలిపారు. స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం వహించారు అని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ లు, రైతుల కోసం దేశంలో తొలిసారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీతో అన్నదాతకు అండ, రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది అని తెలిపారు. నదుల అనుసంధానంలో చేయడంలో గటి కృషి చేసి విజయం సాధించారు అని అన్నారు. అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు అని అన్నారు. రియల్ టైం గవర్నెన్స్, పారదర్శక పాలనను అందించారు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం చేపట్టి ఆంధ్రులు గర్వపడే విధంగా అమరావతి నిర్మాణం చేశారు అని తెలిపారు. పేదరికం నిర్మూలించడం కోసం పి4 తో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించారు అని తెలిపారు. ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలతో రాష్ట్ర ప్రజలు, మహిళలు, ఎన్నో సంక్షేమ పథకాలను అందుకుంటున్నారు అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

## వైయస్సార్ 16వ వర్ధంతిని జయప్రదం చేయండి

**తుగ్గలి నందు జరిగే వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి రాక.**

**జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిను జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,తుగ్గలి మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి లు తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రమైన తుగ్గలి నందు నిర్వహించు 16వ వర్ధంతి వేడుకలకు పత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి హాజరవుతారని వారు తెలియజేశారు. వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని వారు తెలియజేస్తున్నారు.కావున మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు,వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## స్మశాన వాటికను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల పట్టణంలోని బయటి పేటలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజల ఫిర్యాదు మేరకు ఆయన సోమవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించిన ఆయన స్థలం రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అదేవిధంగా హిందూ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం.
మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు:
బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే.
ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.
సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 8/2025) ఆగష్టు నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా.జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా?ఈవిటీజర్స్ 40 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 40 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 55,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 310 సార్లు సందర్శించడం జరిగింది. షీ టీమ్స్ 61,వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల వారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.
మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.
ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్.
మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్
లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.
భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.
స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 19 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 15, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

# జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదవుతున్నాయని

జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. డెంగ్యూ కేసులు ఎక్కువ నమోదుఔతున్నాయి. డోర్ టు డోర్ అవేర్నెస్ తీసుకురావాలనీ ఫీవర్ సర్వే నిర్వహించాలని సీరియస్ గా పని చెయ్యాలనీ ప్లేట్ లెట్స్ తగ్గకుండా జాగ్రత్త చర్యలు అలాగే ఎక్కువ మొత్తం లో బ్లడ్ యూనిట్ కోసం మెడికల్ క్యాంపు ఇతరత్ర విద్యా సంస్థలలో బ్లడ్ క్యాంపు నిర్వహించాలని, జిల్లాలోని అర్ఏంపి పైన ల కఠినంగా వ్యవహరించి ఫస్ట్ ఎయిడ్ వైద్యం తప్ప అసాధారణ వైద్యం చేయకుండా నోటీస్ జారీ చెయ్యాలని డి ఎం అండ్ ఎచ్ ఓ నీ ఆదేశించారు. తరుచు చెత్త బండి ద్వారా చెత్త సేకరణ చెయ్యాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రైడే సక్రమంగా నిర్వహించాలని, డెంగ్యూ సోకకుండా దండోరా వేయించాలనీ అలాగే ఫామ్ ప్లేట్ ముద్రించి గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజల్లో అవేర్నెస్ తీసుకురావాలని డిపిఓ నీ ఆదేశించారు. డెంగ్యూ బారిన పడకుండా అధికారుల సూచనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలనీ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటీలో మున్సిపల్, ప్రభుత్వ విద్యాసంస్థలలో వారానికి రెండు సార్లు ఫ్యాగింగ్ చెయ్యాలని తెలిపారు.జిల్లాలోని అన్ని వాటర్ ట్యాంక్ లు 15 రోజులకొకసారి తప్పనిసరిగా శుభ్రం చెయ్యాలని మిషన్ భగీరథ డిఈ, ఏఈ సూపర్ చెకప్ చెయ్యాలని ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ పంపు హౌస్ లను నీటి శుభ్రతను మానిటర్ చెయ్యాలని ఆదేశించారు.
జిల్లాలో వర్షాలు విస్తారంగా కురిసి ఇప్పటికే చెరువులు, కుంటలు నిండాయి. రాబోయే రోజుల్లో సైతం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని చెరువులు, కుంటల కట్టల పరిస్థితిని చెక్ చెయ్యాలనీ గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయంలో జెసిబి, ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకొని ఎలాంటి ప్రమాదం ఎదురైన వెంటనే అప్రమత్తం కావాలని ఆదేశించారు. అర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులు లో- లెవెల్ వంతేనలను, పురాతన వంతెనలు పర్యవేక్షణ చేసి వంతెన కింద చెట్లు పొదలు తొలగింపు చర్యలు తీసుకోవాలి.
వనమహోత్సవ కార్యక్రమంలో అన్ని మున్సిపల్ పరిధిలో వేగం పెంచి వారం రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక్కొకరు ఒక మొక్క నాటి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో అప్లోడ్ చేసే కార్యక్రమానికి చేపడుతున్నామని అన్ని శాఖల ఉద్యోగులు ఇంట్లో, ఆఫీసు ఆవరణలో ఎక్కడైనా మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు.

# ఉల్లి క్వింటాలు 3,000 రూపాయల మాదిరిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలి.

దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా..

ఉదయం న్యూస్ :దేవనకొండ సెప్టెంబర్1




ఉల్లి పంటకు మూడు వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం రైతులతో కలిసి దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఉల్లి రైతుల కంట కన్నీరే మిగిలిందన్నారు. గత మూడేళ్లుగా ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలతో ఒకవైపు, అధిక వర్షాలతో ఒకవైపు రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఉల్లి మార్కెట్లో క్వింటా 1200 రూపాయలు ధర లభిస్తుండడంతో పంటల కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మండలంలో అనేక గ్రామాల్లో రైతులు అధిక విస్తీర్ణంలో ఉల్లి పంటను సాగు చేశారని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం మండలంలో 4 ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారని, ఒక ఎకరా ఉల్లిపంట సాగుకు పొలం దున్నకాలు, ఉల్లి విత్తనం నాటు వేయడం, కలుపులు, రసాయనిక, క్రిమిసంహారక మందులు మరియు ఉల్లి పంట కోతకు పెట్టుబడి కింద దాదాపు లక్ష వరకు వస్తుందన్నారు. పాలక ప్రభుత్వాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించినప్పుడే రైతులు నిలదొక్కుకుంటారని వారన్నారు. గత రెండు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లికి గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలుదారులు సిండికేట్ అయి ఉల్లి రైతులను మోసం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం మరియు అధికారులుకూడా ఏమి పట్టించుకోవడం లేదన్నారు. కావున ఉల్లి రైతులను ఆదుకోవాలని మరియు ఉల్లి
పంట క్వింటానికి 3,000 రూపాయల ప్రకారం ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కావున ఉల్లి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# శ్రీశైలం మేకలబండలో గిరిజనులకు ఉచిత వైద్యపరీక్షలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



శ్రీశైలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారిని డా. శ్రీవాణి ఆధ్వర్యంలో శ్రీశైలం మేకలబండలో గిరిజనులకు, బాలింతలకు, గర్భిణులకు వైద్య పరీక్షలునిర్వహించారు. డా. శ్రీవాణి మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని సకాలంలో టీకాలు వేయించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నారా లేదా అని వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వచ్చే సీజనల్ వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పించారు.అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందు నీరు ఎప్పటికప్పుడు నిల్వ లేకుండ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కాల్చి చల్లార్చిన నీటిని తాగాలని, వర్షంలో తడిసిన వెంటనే తడి బట్టలను తీసేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీవాణి, కె. సుబ్బారాయుడు సి హెచ్ ఓ, రేణుకదేవి, పి. అరుణ్ కుమార్ సూపెర్వైజర్, సి హెచ్.పూజ సి హెచ్ ఓ, ఎం. వెంకటలక్ష్మి ఏ ఎన్ ఏం, ఆరోగ్య కార్యకర్తలు సుమలత, మంజుల, నాగమణి, లక్ష్మీదేవి, శిరీష, ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కళా వేదిక నరసరావుపేట ఆధ్వర్యంలో చార్లెస్ కు తెలుగు భాషా సేవా పురస్కారం

నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 01:



గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం సంబరాలు తెలుగు తేజం పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన తానంకి చార్లెస్ కు తెలుగు భాషా సేవా పురస్కారం లభించింది. తెలుగు భాష అభివృద్ధి కృషి చేసిన వారికి, వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ఈ పురస్కారం లభించింది. విద్యారంగంలో, సమాజ రంగంలోకృషి చేసినందుకు, శ్రీ శ్రీ కళావేదిక నరసరావుపేట ఆధ్వర్యంలో చార్లెస్ కు ఈ అవార్డు అందజేశారు. మెమెంటు ప్రశంసా పత్రము శాలువా తో సన్మానించారు .శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కు, జాతీయ మహిళ అధ్యక్షురాలు శాంతి భాయ్ కు అవార్డు గ్రహీత తానంకి చార్లెస్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ కీలక నిర్ణయం డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఆర్టీసీ కీలక నిర్ణయం డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధంతెలంగాణ ప్రయాణికుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ ఫోన్లు వినియోగించడాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నుంచి పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనుంది. ఎంపిక చేసిన 11 డిపోల పరిధిలో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతుంది. గ్రేటర్ జోన్‌లోని ఫరూక్‌నగర్, కూకట్‌పల్లి డిపోలు ఈ జాబితాలో ఉన్నాయి.

# సోమవారం నుంచి రేషన్ షాపుల బంద్.?

ప్రభుత్వానికి రేషన్ డీలర్ల అల్టిమేటం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



బకాయిలు చెల్లిస్తేనే రేషన్ పంపిణీ125 కోట్ల బకాయిలు పెండింగ్.సెప్టెంబర్ 4న అసెంబ్లీ ముట్టడికి పిలుపు.. రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. కమీషన్ బకాయిల కోసం కాంగ్రెస్ సర్కారుకు ఎంత మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో రోడ్డెక్కుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. వచ్చే నెల నుంచి బియ్యం పంపిణీ చేయబోమని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లు పౌరసరఫరాల భవన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల బంద్ ప్రకటన చేశారు. దీంతోపాటు ఆందోళనకు సంబంధించి కార్యాచరణను వెల్లడించారు. సర్కారు మొండి కేస్తే వచ్చే సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టర్ల కు, సివిల్‌సప్లయ్ అధికారులకు ఇప్పటికే వినతిపత్రాలు ఇచ్చారు.

# జగన్ కు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఫోన్..నో చెప్పిన వైసీపీ అధినేత!

అమరావతి, ఉదయం న్యూస్



ఉపరాష్ట్రపతి ఎన్నికలుమద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంత మయ్యాయి. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు.
జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించక ముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు సుదర్శన్ రెడ్డికి, మద్దతు ఇవ్వలేక పోతున్నామని స్పష్టం చేశారు. అయితే, న్యాయమూర్తిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దేశానికి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని, ఆయనపై తనకు వ్యక్తిగతంగా అపారమైన గౌరవం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తన నిర్ణయాన్ని మరోవిధంగా భావించవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి వైపరీత్యాలు.?

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం



గత కొంతకాలంగా పలు రాష్ట్రాల్లో అనూహ్యంగా భారీ వర్షాలు పడి, జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గంటల వ్యవధిలోనే అత్యధిక వర్షపాతం నమోదై, ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. వాగులూ వరకలూ, నదీనదాలూ ఉప్పొంగి, తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, జమ్మ కాశ్మీర్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో అధిక వర్షాలు నమోదయ్యాయి. పెద్దఎత్తున ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్‌లలో ఏటవాలు భూభాగాల్లోని నిర్మాణాలూ, నివాసాలూ చూస్తుండగానే జల ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఉత్తరాఖండ్‌లోని ధారావి పట్టణం చాలా భాగం ఉనికిలో లేకుండా పోయింది. జమ్ము కాశ్మీర్లో కొండ చరియలు విరిగిపడి, 32 మంది వరకూ వైష్ణోదేవి యాత్రికులు దుర్మరణం చెందారు. గడిచిన 40 రోజుల్లో దేశం మొత్తమ్మీద భారీ వర్షాలూ, వరదలు కారణంగా సుమారు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. రహదారులు, వంతెనలు, భవనాలు, పంటలూ అస్త వ్యస్తమయ్యాయి. వేల కోట్ల ఆస్తినష్టం జరిగింది.ప్రతి ఏటా వర్షాలూ వరదలూ రావడం సాధారణమే అయినప్పటికీ, వాతావరణంలో ఇంత అపసవ్యత, అస్తవ్యస్తత ఎందుకు సంభవిస్తోంది? కురిస్తే అధిక వర్షం, లేకుంటే ఉష్ణతాపం ఎందుకు సర్వ సాధారణ దృశ్యంగా మారిపోతోంది? ఇలాంటి అంశాలను శాస్త్రీయంగా కనుక్కొని, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. అంతర్జాతీయ వాతావరణ నిపుణుల అధ్యయనం ప్రకారం పర్యావరణ రక్షణ వ్యవస్థలు కొన్ని దశాబ్దాలుగా దారుణంగా దెబ్బతిన్నాయి. దాని ఫలితమే వాతావరణంలో ఇంత అస్తవ్యస్తత. అంచనాకు అందని అతి, అనావృష్టుల వైపరీత్యం! దక్షిణాసియా దేశాలైన చైనా, భారత్, పాకిస్తాన్‌లో మునుపెన్నడూ లేని విధంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించి, అధిక వర్షపాతం నమోదవ్వడం, ఆకస్మిక వరదలు ముంచెత్తటం కనిపిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మాన్సూన్ టర్ఫ్ రుతుపవన పీడన రేఖ, నెమ్మదిగా దక్షిణ దిశగా కదలటమే దీనికి కారణమని వాతావరణ శాస్త్రవేత్తల పరిశీలన. తీవ్రంగా ఎండలు ఉండడం, ఆ వెంటనే అధిక పీడనం ఏర్పడి భారీ వర్షపాతం సంభవించటం సాధారణ ప్రక్రియగా మారి పోయిందని చెబుతున్నారు. అడవుల నరికివేత, ఉష్ణోగ్రతల పెరుగుదల పర్యవసానంగా నియంత్రణలో లేని అస్థిరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించటం, పరి రక్షించటం మాత్రమే ఈ సమస్య పరిష్కారానికి ఏకైక మార్గం.అభివృద్ధి, ఆధునీకరణ పేరిట అధిక లాభాలను గుంజు కోవటానికి అడవుల మీద, ప్రకృతి వనరుల మీదా కార్పొరేట్లు చాలా కాలంగా కన్నేశారు. వారికి అనుగుణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పర్యావరణానికి హాని చేసే విధంగా
అటు గిరి అడవులను, ఇటు మడ అడవులను పెట్టు బడిదారులకు అప్పగించే విధానాలను అవలంబిస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో వందలాది విద్యుత్ ప్రాజెక్టులు, విలాస రిసార్టులూ నదీ ప్రవాహ మార్గాలపై నిర్మిత మయ్యాయి. బాక్సైట్, లేటరైట్ తవ్వకాల పేరిట దట్టమైన అడవులను కార్పొరేట్ల పరం చేయటానికి పాలకులు చట్టాలకు పాతరేసి మరీ తలుపులు తెరుస్తున్నారు. అడవులను, నదులను, ప్రకృతి వనరులను చిన్నాభిన్నం చేసే విధ్వంసక విధానాలనే అభివృద్ధి నమూనాలుగా బొంకుతూ, అడ్డొచ్చిన రైతులపై, గిరిజనులపై, ప్రజాసంఘాలపై నిర్బంధకాండ సాగిస్తున్నారు.ప్రకృతిలోని చెట్టూ చేమా, నింగీ నేలా, ఏరూ నీరూ భూమ్మీద నివసించే అందరివీ. వాటిని ఏ కొందరికో విచక్షణా రహితంగా ధారాదత్తం చేస్తే సహజ రక్షిత వ్యవస్థలు నాశనమవుతాయి: డిజె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు ముంచుకొస్తాయి. కాబట్టి, పాలకులు ప్రజలను, ప్రకృతిని పరిగణనలోకి తీసుకొని, విధానాలను రూపొందించాలి. సమగ్రమైన పర్యావరణ పరిరక్షణ విధానాన్ని రూపొందించి, కచ్చితంగా అమలు చేయాలి. నివాసాలు నీట మునిగితే, ప్రజలు ప్రాణాలు కోల్పోతే' అదేదో దైవలీల అని, పాప ప్రక్షాళన అని ఉత్తరాఖండ్ మంత్రి ఒకరు పరిహాసం చేశారు. కార్పొరేట్లు ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తుంటే ఆ నిజాన్ని గ్రహించకుండా ప్రజలను కర్మ సిద్ధాంతాల్లో ముంచెత్తుతారు. వీరిద్దరి బంధమే ప్రజలకు, పర్యావరణానికి పెను ప్రమాదమన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి.. డిజె ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం ఖరారు..

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అజారుద్దీన్..

తెలంగాణ: కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో అమలు అవుతున్న సీలింగ్ రిజర్వేషన్ కోటాను ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఖరారు చేసింది. అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌ను ఎంపిక చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణరావు, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రథమంగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చ జరిగింది. కేబినెట్ ఆమోదంతో సెప్టెంబర్ నెలలోనే ఎన్నికలు జరపాలని తేల్చి.. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారిక లేఖ పంపాలని నిర్ణయించారు. తదుపరి అంశంగా పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285లో మార్పులు చేర్పులు చేయాలని కేబినెట్ తేల్చింది. భౌగోళిక పరిస్థితులు, సామాజిక ఆర్థిక వెనుకబాటు, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, రిజర్వేషన్ పరిమితిని 50 శాతం సీలింగ్ వద్ద నిలిపే అవసరం లేదని అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడితే.. సంబంధిత ప్రాంతాల్లో ఆ పరిమితిని అధిగమించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలకు అధిక ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక జీవో తీసుకురావాలని కూడా కేబినెట్ ఆమోదించింది. కొత్త జీవో ప్రకారం విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థలలోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించబడతాయి. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే.. సామాజిక న్యాయం బలోపేతం కావడమే కాకుండా వెనుకబడిన వర్గాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా..



గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కేబినెట్ కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేసిన నియామకాల స్థానంలో కొత్త పేర్లను ఖరారు చేసింది. మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాం పేర్లను గవర్నర్‌కు సిఫార్సు చేసింది. ఈ పరిణామం అనూహ్యంగా ఉండటంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున ఎవరు పోటీ చేస్తారనే ఉత్కంఠ పెరిగింది. మొత్తం మీద.. తెలంగాణ కేబినెట్ ఈ భేటీ ద్వారా ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ పెంపు, చట్ట సవరణలు, ఎమ్మెల్సీ నియామకాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఖరారు చేసింది. రాష్ట్ర రాజకీయాల్లో ఇది ఒక కీలక మలుపుగా పరిగణించవచ్చు.



# నేనూ, హరీష్ షాకయ్యాం..

తెలంగాణ: అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు, కేటీఆర్ కూడా సంతాపం తెలుపుతూ.. గోపీనాథ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మరణించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. అనుకోని పరిస్థితుల్లో జూన్ 8న అనారోగ్యం కారణంగా మాగంటి మరణించడం తెలంగాణ అసెంబ్లీతో పాటు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని అన్నారు. గోపీనాథ్ చూడటానికి 'క్లాస్ లీడర్'గా కనిపించినప్పటికీ.. ఆయన పూర్తిగా 'మాస్ లీడర్' అని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంతాపం తెలిపారు.

మాగంటి గోపినాథ్ మృతి తమ పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటని కేటీఆర్ వ్యాఖ్యనించారు. ఆయన మృతిపై సంతాపం తెలిపే రోజు వస్తుందని తాను ఉహించలేదని అన్నారు. ' ఇలాంటి ఓ రోజు వస్తుందని అస్సలు ఉహించలేదు. జూబ్లీహిల్స్ అంటే సంపన్నులు ఉండే ప్రాంతం అనుకుంటాం. కానీ ఆయన నియోజవర్గంలో చాలా వరకు పేదవారే ఉంటారు. యువకుడిగా ఉన్నప్పటి నుంచే ఆయన రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. జూబ్లీహిల్స్ వంటి ప్రాంతంలో వరుసగా హ్యాట్రిక్ విజయం సాధించటం అంత ఈజీ కాదు. ఆయన ప్రజల మనిషిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆయన్ను ఆప్యాయంగా గోపన్న అని పిలుచుకుంటారు.

ఈ సందర్భంగా ఓ విషయం చెప్పాలి. ఆయన చూడ్డానికి క్లాస్‌గా కనిపించినా చాలా నిరాడంబరుడు. తనకున్న అనారోగ్య సమస్యలు, ఇబ్బందుల గురించి ఏనాడు, ఎవరితోనూ చెప్పుకోలేదు. హాస్పిటల్‌లో ఆయన మరణించిన తర్వాత.. మాదాపూర్ ప్రాంతంలోని ఆయన ఇంటికి ఏర్పాట్లు చేసేందుకు నేనూ, హరీష్ రావు గారు వెళ్లాం. అక్కడ ఇంటిని చూసి షాకయ్యాం. ఓ 250, 300 గజాల్లో ఉన్న చిన్న ఇల్లు ఉంది. ఇంత సింపుల్‌గా ఆయన జీవించారు. ఊపర్ షేర్వాణి.. అందర్ షేర్వాణి అన్నట్లు ఆయన పైకి మాత్రం డబ్బున్న వ్యక్తిగా కనిపించేవాడు. ఎద్దైనా ఫంక్షన్ చేసినా.. విపరీతంగా డబ్బు ఖర్చు పెట్టేవారు. అక్కడి పరిస్థితి చూసి చలించిపోయాం. ముగ్గురు పిల్లలు, ఇంకా ఎవరి పెళ్లిళ్లు కాలేదు. ఎవర్ని సెట్ చేయలేదు. అంతలోనే ఇలా జరిగిపోయింది. మాగంటి గోపినాథ్ కేసీఆర్ గారికి అత్యంత ఆప్తులు. ఆయన కుటుంబాన్ని పార్టీ తరపున ఆదుకుంటాం. అండగా ఉంటాం.' అని కేటీఆర్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి..



తెలంగాణ: ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 నంబర్‌కు కాల్ చేయాలని సూచిస్తు న్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు. అయితే ఇటీవల ఓ అవినీతి తిమింగలం ఏసీబీ వలలో చిక్కింది. అవినీతి నిరోధక సంస్థ ఏసీబీ ఇటీవల తన దూకుడును పెంచింది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన ప్రతిసారీ.. బాధితులు నేరుగా ఏసీబీని సంప్రదిస్తున్నారు. దీనితో అవినీతిపరులపై వరుస చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా వీణవంక మండలం చల్లూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఆయన ఒక ఇంటి నిర్మాణానికి హౌస్ నెంబర్ ఇవ్వాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీనితో బాధితుడు ఏసీబీని సంప్రదించగా.. డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఈ ఘటన తెలుసుకున్న గ్రామస్తులు కార్యాలయం వద్ద చేరి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఇది ఒక్క సంఘటన మాత్రమే కాదు. గత మూడు నెలల్లో ఏసీబీ తెలంగాణలో 40కి పైగా లంచాల కేసులను నమోదు చేసింది. వీటిలో పలు సందర్భాల్లో మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, విద్యుత్ శాఖ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు. కేవలం హైదరాబాదులోనే 10 కేసులు బయటపడ్డాయి. నల్లగొండ, వరంగల్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు బహిర్గతమయ్యాయి. ప్రతి కేసులోనూ అధికారులు నగదు స్వీకరిస్తున్నప్పుడు ఏసీబీ బృందాలు ప్రత్యక్ష సాక్ష్యాలతో పట్టుకున్నాయి. ప్రజలు కూడా ఈ పోరాటంలో చురుకుగా ముందుకొస్తున్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం చేయబోమని భరోసా ఇస్తున్నారు. అందువల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగి, ఫిర్యాదులు గణనీయంగా పెరిగాయి.

# వినాయకుడితో పాటు రూ.5 లక్షల విలువైన బంగారం నిమజ్జనం..



హైదరాబాద్: వినాయక నవరాత్రి ఉత్సవాలు ఊరూరా.. వాడవాడలా వైభవంగా జరుగుతున్నాయి. వీధులన్నీ గణనాథుల మండపాలతో శోభాయమానంగా మారిపోయాయి. 'గణపతి బప్పా మోరియా..' నినాదాలతో, భక్తుల సందడితో పండగ వాతావరణం నెలకొంది. ఇక పలు ప్రాంతాల్లో మూడో రోజు నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడ చూసినా గణనాథుని విగ్రహాలను తీసుకెళ్తున్న వాహనాలు, భక్తుల కోలాహలం కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో హైదరాబాద్ శివారు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు వద్ద ఒక ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. మాసబ్ చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనాలు మ్మొదలయ్యాయి. హస్తినాపురం నివాసితులైన గిరిజ కుటుంబం కూడా తమ వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి చెరువు వద్దకు చేరుకున్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు చేసి గణనాథుడిని నీటిలోకి వదిలారు. కానీ.. ఒక్కసారిగా వారికి ఏదో గుర్తొచ్చినట్లు అయింది. వారి ముఖాల్లో సంతోషం స్థానంలో ఆందోళన, భయం చోటుచేసు కున్నాయి. విషయం ఏంటని ఆరా తీయగా.. వారు నిమజ్జనం చేసిన వినాయక విగ్రహానికి ఐదు తులాల బంగారాన్ని అలంకరణగా ఉంచారని, పొరపాటున దాన్ని తీయడం మర్చిపోయి అలాగే నిమజ్జనం చేసేశారని తెలిసింది. వారి ఆనందం ఆవిరై కళ్లు కన్నీటితో నిండిపోయాయి. 'అయ్యో.. దేవుడా ఎంతపైనైపాయే' అంటూ తలలు పట్టుకున్నారు.

వెంటనే మున్సిపాలిటీ నోడల్ అధికారికి ఈ విషయం తెలియజేశారు. అధికారి సత్వరమే స్పందించి పరిస్థితిని అర్థం చేసుకుని.. సిబ్బందిని అప్రమత్తం చేశారు. జేసీబీ డ్రైవర్ సహాయంతో నిమజ్జనం చేసిన విగ్రహాలను వెలికి తీసే ప్రయత్నం మొదలు పెట్టారు. అయితే అది చాలా కష్టమైన పని. చెరువులో చాలా విగ్రహాలు ఉన్నాయి. అయినప్పటికీ, మున్సిపల్ సిబ్బంది విగ్రహాలను వెతకడం మొదలుపెట్టారు. భక్తులు, స్థానిక ప్రజలు కూడా ఈ సంఘటనను ఆసక్తిగా గమనిస్తున్నారు. 'బంగారం దొరుకుతుందా..?' అని అనుమానంగా చూస్తున్నారు. ఆ తర్వాత కాసేపటికి నిమజ్జనం చేసిన విగ్రహాన్ని గుర్తించి చాకచక్యంగా బయటకు తీశారు. విగ్రహాన్ని తరచి చూడగా.. ఐదు తులాల బంగారు ఆభరణం భద్రంగా ఉంది. మున్సిపల్ అధికారులు ఆ బంగారాన్ని గిరిజ కుటుంబానికి అప్పగించారు. వారి ముఖాల్లో ఆందోళన స్థానంలో ఊహించని సంతోషం, కృతజ్ఞత భావం వెల్లివిరిసింది. 'చాలా ధన్యవాదాలు సార్.. మేము ఆశ వదులుకున్నాం.. కానీ మీరు మాకు చాలా సాయం చేశారు' అంటూ భావోద్వేగంతో మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# 36 గంటల పాటు మరమ్మతు పనులు..

గత సంవత్సరం ఆగస్టు నెలలో ఖమ్మం జిల్లాను అతలాకుత లం చేసిన వర్షాలు.. ఈ సారి కామారెడ్డి జిల్లాను కోలుకోలేని స్థితికి నెట్టాయి. కుండపోత వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అవ్వడంతో అక్కడి స్థానికులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వర్షాలు, వరద తగ్గిన తర్వాత వారిని తమ స్వస్థలాలకు పంపించేశారు. అయితే.. వర్షాల కారణంగా తెలంగాణలో రైల్వే సర్వీసులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో తలమడ్ల సమీపంలో ట్రాక్ కొట్టుకుపోవడంతో సికింద్రాబాద్-నిజామాబాద్ మధ్య రైళ్లు మూడు రోజుల పాటు పూర్తిగా నిలిచిపోయాయి.

రవాణా అంతరాయం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. అయితే రైల్వే అధికారులు అత్యవసరంగా బృందాలను పంపించి, దాదాపు 36 గంటలపాటు మరమ్మతు పనులు జరిపి ట్రాక్‌ను మళ్లీ సిద్ధం చేశారు. మొదట ఒక డెమో ట్రైన్ నడిపి సేఫ్టీ చెక్ చేసిన అనంతరం సర్వీసులు మళ్లీ ప్రారంభించారు. తిరుపతి-నిజామాబాద్ రాయలసీమ ఎక్స్‌ప్రెస్ తలమడ్ల స్టేషన్ మీదుగా నడవడం రైళ్ల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్న సంకేతంగా నిలిచింది. కొన్ని రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సి వచ్చి.. మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయడం లేదా కొత్త టైమ్‌టేబుల్ ప్రకారం నడపడం జరిగింది.

# అక్కడ మరో భారీ మల్టీలెవల్ ఫ్లైఓవర్..

హైదరాబాద్: నగరంలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సాధారణ రోజుల్లోనే భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఇక చిన్న వాన పడితే చాలు.. నగరం స్థంభించిపోతుంది. గంటల తరబడి రోడ్ల మీద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొని ఉంటుంది. దీంతో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే.. హైదరాబాద్ అభివృద్ధి మీద ప్రత్యేకంగా దృష్టి సారిస్తాయి. ముఖ్యంగా నగరంలో రహదారుల విస్తరణ, ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడం కోసం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం చేపడుతున్నాయి. ఈక్రమంలో జీహెచ్ఎంసీ హైదరాబాద్ వాసులకు మరో శుభవార్త చెప్పింది. ఆ ప్రాంతంలో మరో భారీ మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

రేతిబౌలి, నానల్ నగర్ జంక్షన్ల మీదుగా ఈ భారీ మల్టీలెవల్ ఫ్లైఓవర్‌ని నిర్మించనున్నారు. ఈమార్గం ద్వారా నిత్యం వేలాదిమంది ముంబై, కర్ణాటకలోని పలు ప్రాంతాలతో పాటుగా రాష్ట్రంలోని వికారాబాద్, చేవేళ్ల, శంకర్‌పల్లి, గచ్చిబౌలి వైపు ప్రయాణాలు చేస్తుండటం వల్ల ఈ రూట్ నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో నానల్‌నగర్‌తో పాటు చాలా చోట్ల ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టడం కోసం రేతిబౌలి, నానల్ నగర్ జంక్షన్‌లలో హెచ్ సిటీ కింద సిగ్నల్ ఫ్రీ జర్నీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు బల్దియా ప్లాన్ చేస్తోంది. దీనిలో భాగంగా సరోజినీ దేవీ ఐ హస్పిటల్ నుంచి.. ఆరాంఘర్ వరకు ఉన్న పీవీఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా మల్టీలెవర్ ఫ్లైఓర్, గ్రేడ్ సెపరేటర్లను నిర్మించేందుకు జీహెచ్ఎంసీ ముందుకు వచ్చింది. ఇందుకుగాను రూ.398 కోట్ల రూపాయలు కేటాయించనుంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1-22 వరకు బిడ్లను స్వీకరించనున్నారు. అలానే సెప్టెంబర్ 8న ప్రీబిడ్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈమేరకు జీహెచ్ఎంసీ శుక్రవారం టెండర్లను ఆహ్వానించింది.

**ర్యాంపుల ఏర్పాటు..**

మెహిదీపట్నం జలమండలి ఫిల్టర్ బెడ్ నుంచి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేకు సమాంతరంగా ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. అలానే రేతిబౌలి జంక్షన్‌లో అత్తాపూర్ వైపు ఓ ర్యాంప్ ఏర్పాటు చేయబోతున్నారు. నానల్ నగర్ జంక్షన్‌కు దగ్గర ఉన్న ఆలివ్ హాస్పిటల్ వరకు ఓ ర్యాంప్ ఏర్పాటు చేయనున్నారు. వీటి నిర్మాణం కోసం ఇప్పటికే జీహెచ్ఎంసీ టెండర్లను కూడా ఆహ్వానించింది. రెండు లైన్లతో నిర్మించే ఫ్లైఓవర్ నిర్మాణం కోసం మెహిదీపట్నంలోని రక్షణ శాఖ స్థలాన్ని సేకరించేందుకు జీహెచ్ఎంసీ సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

**రోడ్ నెం12 నుంచి మరొకటి..**

బంజారాహిల్స్ నుంచి లంగర్ హౌజ్ వైపు వెళ్లే వెహికల్స్.. ఇప్పుడు రోడ్ నం.12లోని విరించి హాస్పిటల్ జంక్షన్ నుంచి మెహిదీపట్నం రైతుబజార్, రేతిబౌలి, నానల్ నగర్ మీదుగా వెళ్తుంటాయి. అలానే విమానాశ్రయం వైపు వెళ్లే వాహనాలు సరోజినీ దేవి ఐ హాస్పిటల్ మీదుగా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే మీదుగా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటున్నాయి. దీని వల్ల ఈ రూట్లో నిత్యం ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ సమస్య పరిష్కారం కోసం బంజారాహిల్స్ రోడ్ నం.12 నుంచి హుమాయున్ నగర్ మెయిన్ రోడ్డు వరకు ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. వీటి నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ ఇప్పటికే ప్రతిపాదనలు రెడీ చేసింది. ప్రస్తుతం ఇవి స్థల సేకరణ దశలో ఉన్నట్లు అధికారులు తెలిపారు

# ఇక అక్కడ కూడా ఆగనున్న వందే భారత్ ట్రైన్..



మంచిర్యాల: వందే భారత్ రైళ్లకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోంది. మిగతా రైళ్లతో పోలిస్తే.. ఇవి వేగంగా గమ్యస్థానాలకు చేర్చడ మేకాక.. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుండటం వల్ల చాలా మంది ప్రయాణికులు వందే భారత్ రైళ్లలో ప్రయాణం చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే మిగతా రైళ్ల మాదిరి వీటికి అన్ని చోట్ల స్టాప్‌లు లేవు. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ముఖ్య నగరాలు, పట్టణాల్లో మాత్రమే ఆగుతున్నాయి. కొన్ని ప్రాంతాల వారు తమ ఏరియాలో కూడా వందే భారత్ ట్రైన్ ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. వీటిల్లో మంచిర్యాల ఒకటి. ఇక్కడ వందే భారత్ రైలు హాల్టింగ్ కోసం ఏడాదిన్నర నుంచి డిమాండ్ చేస్తుండగా.. తాజాగా రైల్వే శాఖ దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిర్యాల వాసుల కల నెరవేరబోతుంది. ఇక వారి ప్రాంతంలో కూడా వందే భారత్ రైలు ఆగనుంది. మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్ కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దాదాపుగా సంవత్సరన్నర కాలం నుంచి కేంద్ర రైల్వే శాఖ మంత్రితో పాటుగా సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే బోర్డు చైర్మన్‌లను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. సందర్భం దొరికిన ప్రతి సారి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఏడాదిన్నర నుంచి ఆయన చేస్తోన్న ప్రయత్నాలు ఫలించాయి. ఎంపీ వంశీ అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న రైల్వే శాఖ.. మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇకపై మంచిర్యాలలో కూడా వందే భారత్ రైలు ఆగనుంది. దీనిపై మంచిర్యాల రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వంశీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ.. 'మంచిర్యాల వాసుల కల నెరవేరబోతుంది. ఇక్కడ కూడా వందే భారత్ రైలు ఆగేందుకు ఆమోదం లభించిది. సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ ట్రైన్‌కు మంచిర్యాలలో హాల్టింగ్ ఉంటుందని తెలిపారు. మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్‌కు అనుమతి ఇవ్వాలని.. సుమారు ఏడాదిన్నర నుంచి కోరుతున్నాను. చివరకు కేంద్రం మా రిక్వెస్ట్‌కు ఆమోదం తెలిపింది. దీని కోసం కేంద్ర రైల్వే మంత్రిని ఎన్నో సార్లు కలిశాను. ఎట్టకేలకు అనుకున్నది సాధించాను' అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో మంచిర్యాల, కాగజ్‌నగర్‌లోనూ దీన్ని ఆపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. తాజాగా రైల్వే శాఖ దీనికి ఆమోదం తెలపడంతో మంచిర్యాల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం తెలంగాణ నుంచి మొత్తం 4 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి.

# వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు..

హైదరాబాద్: భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా చెబుతుంటారు. మన దేశంలో ఎన్నో మతాల ప్రజలు ఉన్నారు. కానీ అందరూ కలిసిమెలి సి ఉంటారు. ఒకరి ఆచార, సంప్రదాయాలను మరోకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని పాటిస్తుంటారు. అలానే మన దగ్గర మత సామరస్యాన్ని చాటే సంఘటనలు నిత్యం అనేకం వెలుగులోకి వస్తుంటాయి. ఇక తాజాగా వినాయక చవితి సందర్భంగా ఈ కోవకు చెందిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు గత 20 ఏళ్ల నుంచి వినాయకుడి విగ్రహాన్ని నిలబెడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాడు.

హైదరాబాద్‌కు చెందిన ఓ ముస్లిం యువకుడు వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి.. తొమ్మిదిరోజుల పాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అతడే మహ్మద్ సిద్ధిఖీ. గణేష్ చవితి రాబోతుందంటే చాలు.. ఎక్కడున్నా సరే హైదరాబాద్ వచ్చి మరీ.. వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొంటాడు. ప్రతి సంవత్సరం వినాయక చవితికి మూడు నెలల ముందే నగరానికి వచ్చి.. గణపతి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తుంటాడు. ఇలా ఈ ఒక్క ఏడాదే కాదు.. గత 19 సంవత్సరాలుగా.. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నాడు మహమ్మద్ సిద్ధిఖీ. తాను ముస్లిం అయినప్పటికీ.. అన్ని మతాలను గౌరవిస్తానని సిద్ధిఖీ చెప్పుకొచ్చాడు. హిందు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని తాను కోరుకుంటాను అని తెలిపాడు. తన హిందూ స్నేహితులతో కలిసి ప్రతి ఏటా వినాయక విగ్రాహాలను ఏర్పాటు చేస్తుంటానని.. ఇందుకోసం అన్ని అనుమతులను తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధిఖీ మాట్లాడుతూ.. 'నాకు చాలా మంది హిందూ స్నేహితులు ఉన్నారు. పైగా హిందూ మతంలో పండుగలు, వేడుకలు ఎక్కువగా జరుగుతుంటాయి. నాకు అందరితో కలిసి పండుగలు చేసుకోవడం అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలంటే నాకు చిన్నప్పటి నుంచి మక్కువ ఎక్కువ. చిన్నప్పుడు నా హిందూ స్నేహితులతో కలిసి నేను కూడా వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొనేవాడిని. ఇక 20 ఏళ్ల నుంచి నేనే స్వయంగా వినాయక విగ్రహం ఏర్పాటు చేసి చాలా ఘనంగా గణేష్ వేడుకలు నిర్వహిస్తు న్నాను' అని చెప్పుకొచ్చాడు. తాను ఇలా విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తన కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ కూడా తప్పు పట్టరని తెలిపాడు. పైగా వారు కూడా ఈ వేడుకల్లో పాల్గొంటారని.. అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పుకొచ్చాడు. సిద్ధిఖీ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.





# రూ.2 కోట్లు సెట్ వృథా..

దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి , సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషనలో తెరకెక్కుతోన్న SSMB29 చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. 'ఆర్ఆర్ఆర్'తోనే ఆస్కార్ కొట్టిన జక్కన్న ఈ చిత్రాన్ని అంతకుమించి అనేట్లుగా తీర్చిదిద్దుతున్నాడు. అడవుల నేపథ్యంలో ఫారెస్ట్ యాక్షన్ అడ్వంచర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ సౌతాఫ్రికాలోని అడవుల్లో కొనసాగుతోంది. మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రాలతో పాటు కీలక పాత్రధారులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. సినిమా మొత్తానికి ఇదే భారీ షెడ్యూల్ అని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తికాగానే యూనిట్ మొత్తం హైదరాబాద్ చేరుకోనుంది.

ఈ సినిమాకి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. దీంతో వచ్చే నెలలో రానున్న మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అందరికీ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇవ్వాలని రాజమౌళి అనుకుంటున్నాడట. ఈ నేపథ్యంలోనే 'గ్లోబ్ ట్రోటర్' హ్యాష్‌ట్యాగ్‌తో ఈ సినిమాకి సంబంధించి ఓ ఫొటో విడుదల చేసి, నవంబర్‌లో ప్రీలుక్‌ని విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం కోసం రాజమౌళి సెట్స్ కోసమే భారీ మొత్తాన్ని వెచ్చిస్తున్నాడు. హైదరాబాద్‌లో భారీ ఖర్చులో కాశీ సెట్‌ని సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఇటీవల ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

హీరో మహేశ్‌బాబు కారణంగా SSMB29 మేకర్స్‌కి రూ.2 కోట్ల నష్టం వచ్చినట్లు ఇటీవల ఓ వార్త వెలుగులోకి వచ్చింది. సౌతాఫ్రికా షెడ్యూల్ కంటే ముందు రామోజీ ఫిల్మ్‌సిటీలోని చెరువు సమీపంలో ఓపెన్ ఏరియాలో భారీ సెట్ వేశారు. మహేశ్‌బాబు చాలా సున్నితంగా ఉండే పర్సన్ కావడంతో యూనిట్ చాలా జాగ్రత్తలు తీసుకుందట. సెట్ వర్క్ పూర్తయ్యాక దానిలో షూటింగ్‌కు మహేశ్‌బాబు ఒకరోజు వెళ్లారట. అక్కడ అరగంట ఉన్న తర్వాత ఇక్కడ నేను షూటింగ్ చేయలేను, నా వల్ల కాదంటూ ఆయన వెళ్లిపోయారట. ఆ సెట్‌లో చాలా వేడిగా అనిపించడం వల్లే మహేశ్ చిరాకు పడి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దాంతో మేకర్స్ ఏం చేయలేక అక్కడ షూటింగ్‌కి పేకప్ చెప్పేశారట. ఇలా మహేశ్‌బాబు కారణంగా నిర్మాతలకు రూ.2 కోట్ల వరకు నష్టం వచ్చినట్లు తెలుస్తోంది.





# రెహమాన్ డప్పు...

రామ్‌చరణ్ స్టెప్పు దేశం మొత్తం వినాయక చవితి పండుగ సంబరాల్లో మునిగిపోగా రామ్‌చరణ్ మాత్రం తన సినిమా సెట్లో స్టెప్పులు వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ కథానాయిక. శివరాజ్‌కుబమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం మైసూర్‌లో జరుగుతోంది. వెయ్యి మంది డ్యాన్సర్ల నేపథ్యంలో కథానాయకుడి పరిచయ గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. వినాయక చవితి రోజునే చిత్రీకరణ ప్రారంభించిన చిత్రబృందం సెట్ నుంచే ఓ ప్రత్యేకమైన వీడియోను విడుదల చేస్తూ అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేసింది. రెహమాన్ డప్పు... రామ్‌చరణ్ స్టెప్పు అదిరిపోతాయంటూ దర్శకుడు బుచ్చిబాబు సానా సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. ఈ చిత్రానికి ఎ.ఆర్.రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాటకి జానీ నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఆర్.రత్నవేలు ఛాయాగ్రాహకుడు.

# నాగ్ ఆస్తులు అన్ని వేల కోట్లా...

సౌత్ హీరోల్లో ఆయనే కింగ్

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ఈరోజు (ఆగస్టు 29) 66వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. వయసులో పెరిగినా యంగ్ లుక్, ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆకట్టుకుంటూనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ.3,100 కోట్లు. జూబ్లీహిల్స్‌లోని విలాసవంతమైన ఇల్లు, అన్నపూర్ణ స్టూడియో, కన్వెన్షన్ సెంటర్లు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్కూల్ ఆయన సొంతం. బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి లగ్జరీ కార్లతో గ్యారేజ్ నిండిపోయింది. ఒక్కో సినిమాకు 20-30 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటారు. బిగ్ బాస్ షో ద్వారా కూడా భారీ ఆదాయం ఆర్జిస్తున్నారు.

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున నేడు (ఆగస్టు 29) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా 'విక్రమ్' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన నాగార్జున ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. ఫ్యామిలీ, లవ్, రొమాంటిక్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. అందుకే ఆయన్ని మన్మథుడు అని ముద్దుగా పిలుస్తుంటారు. 60 ఏళ్లు దాటినా తరగని అందంతో కుర్ర హీరోలకు పోటీఇస్తూ గ్రీకువీరుడిగా అమ్మాయిల మనసులు దోస్తూనే ఉంటాడు. ఈ మధ్యకాలంలో హీరోగా కాస్త వెనకబడిన నాగార్జున రూట్ మార్చి విభిన్న పాత్రలు చేస్తున్నారు. 'కుబేర'లో కీలక పాత్రలో నటించిన ఆయన రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన 'కూలీ' చిత్రంలో విలన్‌గానూ మెప్పించారు. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆస్తులకు సంబంధించిన ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ ఒకటి చక్కర్లు కొడుతోంది. అసలు నాగ్‌కి ఎన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులున్నాయో తెలుసుకుందామా..

ఉదయం నిద్ర లేవగానే మీకు బాడీ పెయిన్స్ ఎందుకు వస్తాయో తెలుసా? అసలు కారణాలేంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు

నాగార్జునకి తండ్రి నుంచి ఆస్తి బాగానే వచ్చింది. దీంతోపాటు సుమారు 40 ఏళ్లుగా ఆయన సినిమాల్లో నటిస్తూ బాగానే సంపాదించారు. అన్నపూర్ణ స్టుడియో నుంచి కూడా రెవిన్యూ బాగానే వస్తుంటుంది. తనకొచ్చే ఆదాయాన్ని వివిధ వ్యాపారాల్లో పెట్టుబడి పెడుతుంటారు. అలాగే అన్నపూర్ణ ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్కూల్, ఎన్ కన్వెన్షన్ సెంటర్స్, పలు రెస్టారెంట్స్‌ని నిర్వహిస్తూ ఏటా కోట్ల రూపాయల్లో ఆర్జిస్తున్నారు. ఏటా ఆయన ఆస్తులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా జరుగుతోన్న ప్రచారం ప్రకారం అక్కినేని నాగార్జున ఆస్తులు సుమారు రూ.3వేల కోట్లకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో భార్య అమల పేరు మీద కూడా భారీగా ఆస్తులున్నాయట.

ప్రస్తుతం నాగార్జున భారతదేశంలోని అత్యంత సంపన్న నటుల్లో ఒకరిగా ఉన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్‌లో రూ.50 కోట్ల విలువైన ఇల్లు, రూ.200 కోట్ల విలువైన సినీ స్టుడియోతో పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల భారీగా ఆస్తులున్నాయి. కార్ల విషయానికొస్తే.. బీఎమ్‌డబ్ల్యూ 7 సిరీస్ (రూ. 1.5 కోట్లు), ఆడి ఎ7 (రూ. 90.5 లక్షలు), బీఎమ్‌డబ్ల్యూ ఎమ్6 (రూ. 1.76) వంటి లగ్జరీ కార్లు ఆయన గ్యారేజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం ఇండియాలోనే రిచ్చెస్ట్ హీరోల్లో రూ.6వేల కోట్లతో షారుఖ్ ఖాన్ ఉండగా.. నాగార్జున మూడో స్థానంలో కొనసాగుతున్నారు. సినిమాలు, వ్యాపారాలతోనే కాకుండా బిగ్‌బాస్ హోస్టింగ్, వాణిజ్య ప్రకటన ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. స్పోర్ట్స్‌పై ఆసక్తి కలిసిన నాగార్జున ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్‌లో 'ముంబై మాస్టర్స్' టీమ్‌ను కొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చినా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న నాగార్జున ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ మన్మథుడిగానే ఉంటారనడంతో సందేహం లేదు.

# అందుకే టాలీవుడ్‌కి దూరమయ్యా

'ఆనంద్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నటి కమలినీ ముఖర్జీ, 'గోదావరి', 'గమ్యం' వంటి సినిమాలతో కూడా విశేషంగా ఆకట్టుకున్నారు. అయితే, గత దశాబ్దంగా టాలీవుడ్‌కి దూరంగా ఉన్న ఆమె ఈ గ్యాప్‌కి గల కారణాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాను చేసిన ఒక సినిమాలోని పాత్ర, తాను ఊహించిన విధంగా తెరపై రాలేదని, ఆ పాత్ర తనకు అసంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఆ కారణంగా తెలుగు సినిమాల నుండి దూరమయ్యానని చెప్పారు. తెలుగులో ' ఆనంద్ ' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన బెంగాలీ బ్యూటీ తొలి మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిలిపితనం, అమాయకత్వం, పట్టరాని కోపం ఇలా ఎన్నో వైవిధ్యతలు కలిగిన రూప పాత్రలో ఆమె చూపించిన అభినయం భలేగా ఆకట్టుకుంది. శేఖర్ కమ్ముల ఆమెని చూపించిన విధానానికి అందరూ ఫిదా అయిపోయారు. అభినయంతో కాదు వర్షం సాంగ్‌లో తన అందచందాలతోనూ కమలినీ ఆకట్టుకుంది. నిజం చెప్పాలంటే అప్పట్లో ఆమె ఫిగర్‌కి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉండేది. తొలి చిత్రంతో హిట్ కొట్టిన కమలినీకి అవకాశాలు బాగానే వచ్చాయి. గోదావరి , స్టైల్, హ్యాపీ డేస్, పెళ్లింది కానీ, జల్సా, గమ్యం, గోపీ గోపిక గోదావరి, మా అన్నయ్య బంగారం, నాగవల్లి, గోవిందుడు అందరివాడేలే, షిరిడీ సాయి వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇందులో గోదావరి, గమ్యం చిత్రాలు నటిగా ఆమెకు మంచి పేరు తీసుకొచ్చాయి. తెలుగుతో పాటు కొన్ని తమిళ, మలయాళ చిత్రాల్లోనూ ఆమె నటించింది. మలయాళంలో మోహన్‌లాల్‌తో నటించిన చిత్రం తెలుగులో 'మన్యం పులి' పేరుతో విడుదలై ఇక్కడా విజయం సాధించింది.

ఈ బెంగాలీ బ్యూటీ దశాబ్దం నుంచి తెలుగు తెరపై కనిపించడం లేదు. అవకాశాలు రాక దూరమైందా, లేక తనే వద్దనుకుందా అన్నది తెలియక ఆమె ఫ్యాన్స్ అయోమయంలో ఉన్నారు. అయితే ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌కి ఎందుకు దూరంగా ఉందో చెప్పుకొచ్చింది. తాను ఓ సినిమాలో పోషించిన పాత్ర అనుకున్నట్లుగా రాలేదని, ఆ విషయంలో ఫీలవ్వడంతోనే తాను తెలుగు సినిమాల్లో నటించడం లేదని చెప్పుకొచ్చింది. తెలుగు దర్శక నిర్మాతలు తనను సంప్రదించినా ఈ సినిమాపై ఉన్న కోపంతోనే తాను తెలుగులో నటించనని చెప్పేసినట్లు తెలిపింది. అయితే ఆ సినిమా ఏంటి అనేది మాత్రం కమలినీ ముఖర్జీ చెప్పలేదు. తెలుగులో తాను నటించిన హీరోల గురించి కమలినీ మాట్లాడుతూ.. శర్వానంద్ చాలా సహజంగా నటిస్తాడు. సినిమాల పట్ల అంకితభావంతో ఉంటాడు. స్టార్ అని నిరూపించుకోవాల్సిన అవసరం తనకి లేదు. ఇక నాగార్జున అప్పటికీ ఇప్పటికీ చాలా హ్యాండ్సమ్‌గానే ఉన్నారు. తోటి నటులతో ఎప్పుడూ సరదాగా ఉంటారు' అని చెప్పుకొచ్చింది. మళ్లీ ఇన్నాళ్లకు కమలినీ ముఖర్జీ బయట కనిపించడంతో తెలుగులో రీఎంట్రీ ఇవ్వండంటూ నెటిజన్లు ఆమెను రిక్వెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికైనా టాలీవుడ్‌పై తన కోపాన్ని వదులుకుని మళ్లీ నటిస్తుందా.. లేదా.. అన్నది చూడాలి.





కోలీవుడ్ హీరో విశాల్ తన బ్యాచిలర్ జీవితానికి ముగింపు పలికేందుకు సిద్ధమయ్యాడు. తన పుట్టినరోజు సందర్భంగా హీరోయిన్ సాయి ధన్సికతో ఆయన నిశ్చితార్థం చేసుకున్నాడు. ఇరుకుటుంబాల మధ్య సింపుల్‌గా ఈ వేడుక జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మ్మారాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు జంట చూడముచ్చటగా ఉందని అంటున్నారు. ఇరువురికి శుభాకాంక్షలు చెబుతున్నారు. సాయి ధన్సిక, విశాల్ మధ్య 12 ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉండటం గమనార్హం.

కోలీవుడ్ హీరో విశాల్ తన పుట్టిన రోజు నాటు అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. తన ప్రియురాలైన హీరోయిన్ సాయి ధన్సికతో శుక్రవారం ఆయన నిశ్చితార్థం చేసుకున్నారు. చెన్నైలో ఇరు కుటుంబసభ్యుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను విశాల్ సోషల్‌మీడియాలో షేర్ చేయగా తెగ వైరల్ అవుతున్నారు. ఈ జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. తమిళంలో స్టార్ హీరోగా ఎదిగిన విశాల్‌కి తెలుగులోనూ క్రేజ్ ఉంది.

# సాయిధన్సికతో విశాల్ నిశ్చితార్థం

ఆయన నటించే ప్రతి సినిమా తెలుగులోనూ డబ్ అవుతుంటాయి. 47 ఏళ్లొచ్చినా ఇన్నాళ్లు పెళ్లి ఊసెత్తని విశాల్... సాయిధన్సికతో తన రిలేషన్‌ని కొద్ది నెలల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. తన పుట్టినరోజైన ఆగస్టు 29న ఆమెను పెళ్లి చేసుకోనున్నట్లు విశాల్ ప్రకటించాడు. అయితే నడిగర్ సంఘం భవన నిర్మాణ పనులు కొలిక్కి రాకపోవడంతో తన వివాహాన్ని వాయిదా వేసుకున్నాడు. అయితే తన పుట్టినరోజున ధన్సికతో ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు.

తంజావూరుకు చెందిన సాయిధన్సిక 2006లో మెరీనా అనే స్క్రీన్ నేమ్‌తో 'మనతోడు మజైకాలం' అనే సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2009లో 'కెంప' మూవీతో కన్నడ ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనుషిక పేరుతో అక్కడి ప్రేక్షకులకు దగ్గరైంది. కాస్త పేరొచ్చిన తర్వాత అన్ని భాషల్లోనూ సాయి ధన్సిక అనే పేరుతోనే సినిమాలు చేస్తోంది. 'కబాలి' చిత్రంలో రజినీకాంత్ కూతురిగా నటించిన ధన్సికకు మంచి పేరొచ్చింది. అక్కడి నుంచి ఆమెకు అవకాశాలు పెరగడం మొదలయ్యాయి.

# సరికొత్త ప్రయోగం..

తెలుగు సినీ పరిశ్రమలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డి . హీరో అవుదామని ఇండస్ట్రీకి వచ్చిన ఆయన అనూహ్య పరిస్థితుల్లో దర్శకుడిగా మారి ఎన్నో వినోదాత్మక చిత్రాలు తెరకెక్కించారు. రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు, శుభలగ్నం, యమలీల, నంబర్‌వన్, టాప్ హీరో, ఘటోత్కచుడు, మావిచిగురు, వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం, దీర్ఘసుమంగళి భవా, ప్రేమకు వేళాయెరా, సర్దుకుపోదాం రండి, పెళ్లాం ఊరెళితే వంటి చిత్రాలు దర్శకుడిగా ఆయనకు మంచి పేరును తీసుకొచ్చాయి. కేవలం దర్శకుడిగానే కాకుండా హీరోగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, స్క్రీన్‌ప్లే రైటర్‌గా ఆయన తనలోని విభిన్న కోణాలను చూపించారు. ఉగాది, అభిషేకం చిత్రాల్లో హీరోగా నటించి మెప్పించారు. అయితే మారుతున్న ప్రేక్షకుల నాడిని పట్టలేకపోవడంతో కృష్ణారెడ్డి కెరీర్‌ని ప్రమాదంలో పడేసింది. 2014లో 'మయలీల 2' ఫ్లాఫ్ కావడంతో ఆయనకు అవకాశాలు ఇచ్చేవారే కరువయ్యారు. మళ్లీ తొమ్మిదేళ్లకు అంటే 2023లో 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు' అంటూ ఓ సినిమా తీసినా ప్రేక్షకులు



పట్టించుకోలేదు. అయితే ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలన్న సామెతను గుర్తుచేస్తూ ఎస్వీ కృష్ణారెడ్డి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ తో మరోసారి అదృష్టం పరీక్షించుకోబోతున్నారు. తన 43వ చిత్రం ' వేదవ్యాస్ 'ని హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. కె. అచ్చిరెడ్డి సమర్పణలో, సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్‌పై కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారవేత్త కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమానికి దిల్ రాజు, వీవీ వినాయక్, అనిల్ రావిపూడి, మురళీ మోహన్, అలీ, సాయికుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ చిత్రం ద్వారా సౌత్ కొరియా నటి జున్ హ్యూన్ జీ తెలుగు తెరకు పరిచయం కాబోతోంది. విలన్ పాత్రకు మంగోలియన్ నటుడిని తీసుకోవడం మరో విశేషం.

# సుజీత్‌కి గుడి కట్టినా తప్పులేదంట



పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ' ఓజీ ' సెప్టెంబర్ 25న విడుదల కానుంది. దర్శకుడు సుజిత్ భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ చిత్రం ముంబై అండర్‌వర్డ్ నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా. మాయమైన మాబ్ బాస్ ఓజస్ గంభీర్ మళ్లీ తిరిగి వచ్చి శత్రువు ఓమి భావుని ఎదుర్కొని తన సామ్రాజ్యాన్ని సాధించేందుకు చేసే ప్రయత్నాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈ క్రిమినల్ వార్‌లో నమ్మకద్రోహాలు, మారే అలియన్సులు కీలక పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే విడుదలైన పాటలు, ముఖ్యంగా 'సువ్వి సువ్వి' సాంగ్‌లో పవన్ లుక్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదలకు సిద్ధమవుతోంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరా రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకు రానుంది. మనదేశంలో సెప్టెంబర్ 25న ఈ చిత్రం రిలీజ్ కానుండగా.. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి.

ఇటీవల 'హరిహర వీరమల్లు'తో డిజాస్టర్ మూటగట్టుకున్న పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తన సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయమని అంటున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం కథేంటంటే... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగివస్తాడు. ప్రస్తుతం చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నదే కథ. అయితే గతంలో కంటే పవర్‌ఫుల్‌గా, బెరుకు లేకుండా అన్‌స్టాపబుల్‌గా మారిన ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు అన్నదాన్ని సుజీత్ అద్భుతంగా చిత్రీకరించాడట.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,